

# జై భీమ్

తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 313 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 10, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# కుల పిచ్చి క్రూరత్వం

ఐపీఎస్ అధికారిని పొట్టన పెట్టుకున్న కులపిచ్చోళ్ళు

కులం "మదం" క్రూరమైన కర్కషత్వం

మానసిక దాడులు చేస్తుంది మతి స్థిమితం కోల్పోయినోళ్ళే

ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని కులపిచ్చి భారతదేశంలో విచ్చలవిడిగా ఉంది

2025 లోనే కుల,మత పిచ్చోళ్ళ హద్దులు దాటుతున్నారు

ఉన్నతాధికారులకు తప్పని మానసిక ఒత్తిళ్లు

పురాన్ కుమార్ ఐపీఎస్ ను కులం పేరుతో దూషించాల్సిన అవసరం ఏంది

మానవ శరీర రక్త  కణాల్లో ఉండేవి హిమోగ్లోబిన్ కణాలే కదా

కులపిచ్చోళ్లకు ప్రత్యేకంగా వేరే రక్త కణాలు ఉంటాయా

ప్రాణాలు తీసుకునే అంతగా అవమానపరిచారు

డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పోలీసు ఉన్నత అధికారుల్లో కులపిచ్చి ఇమిడి ఉండడం తీవ్రమైన ప్రమాదం అని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.హర్యానా రాష్ట్రంలో సర్వీస్ రివాల్వర్ తో ఆత్మహత్యకు పాల్పడిన పురాన్ కుమార్ ఐపీఎస్ బలవన్మరణానికి పాల్పడడానికి ప్రధాన కారణం "పై" అధికారులు కులం పేరుతో విచక్షణ రహితంగా దూషించడం వల్లే మానసిక వేదన గురై ఆత్మహత్య చేసుకున్నట్లుగా సూసైడ్ నోట్లో రాసిన 12 పేజీల సారాంశం స్పష్టంగా వెల్లడిస్తుందన్నారు.దీన్ని గమనిస్తుండగా రాజకీయంగా ప్రభుత్వాలకు సహకరించకపోతే ఎంతటికైనా దిగజారి పరువును నష్టం కలిగించే విధంగా ప్రాణాలను తీసుకునే విధంగా కుట్రలు చేస్తుండడం రాజకీయ నాయకుల హక్కుగా భావిస్తున్నారని దాని కోసం అన్ని ప్రభుత్వ శాఖల అనుకూల అధికారులను పావులుగా వాడుకుంటున్నారని యువ ఐపీఎస్ ఆత్మహత్యతో బయటపడిందన్నారు.తన భర్త మరణానికి "పై" అధికారులు కులం పేరుతో తిట్టడమే కారణమని పురాన్ కుమార్ ఐపీఎస్ సతీమణి మీడియాతో చెప్పడం పరిగణలోనికి తీసుకొని కుల

- మిగతా 2లో..

## గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రద్దు

తాజా ప్రకటన విడుదల




జై భీమ్ న్యూస్, హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ తాజా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు 09 అక్టోబర్ 2025 తేదీన నోటిఫికేషన్ జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–కే మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లోని సెక్షన్లు 196, 197, 198 ప్రకారం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ఉన్న అధికారాలను వినియోగిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. గత నెల 29 సెప్టెంబర్ 2025న జారీ చేసిన నోటిఫికేషన్ నం. జి –761/1 ఆధారంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది. ఈ రద్దు అనంతరం అదే నోటిఫికేషన్ ప్రకారం కొత్త ఎన్నికల తేదీలు త్వరలో ప్రకటించనున్నట్లు స్పష్టంచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ స్థానాల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.

## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

మండిపడ్డ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

7



## మద్యం టెండర్లకు దరఖాస్తులు కరువు.. అధికారులు దిగ్భ్రాంతి

గతేడాది 1.31 లక్షల దరఖాస్తులు..
ఈసారి కేవలం 1581 మాత్రమే!

2



## అధికారులే కబ్జాదారులా?

కాపాడాల్సిన అధికారులే కబ్జాలపాలు చేస్తున్నారు

ప్రభుత్వ భూమని తెలిసినప్పటికీ పైరవీలకు తలొంచుతున్నారు

అధికారుల తీరు పట్ల స్థానిక ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు

పట్టించుకోని అధికారులతో పోరాడుతున్న స్థానికులు

అధికారం కబ్జా చేయిస్తే నిజాయితీ కూల్చేస్తుంది జాగ్రత్త

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కుల “పిచ్చి” క్రూరత్వం”

మొదటి పేజీ తరువాయి

వివక్షకు గురిచేసి హత్యకు పాల్పడిన వ్యక్తులైన పై అధికారులు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా కేసులు కట్టాలని కఠినంగా శిక్షించాలని హర్యానా ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు.ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకనే కులాన్ని పెంచి పోషిస్తున్నారని కులపిచ్చి ఎంతటి పైఛాచికానికి చేరిపోయిందో తెలుసుకోవాలన్నారు.రాజకీయ ప్రభావం పోలీసు ఉన్నతాధికారులను కూడా వదిలిపెట్టకుండా కుల వర్గాలను పెంచి పోషిస్తుందంటే సమాజాన్ని చక్కదిద్దుతూ సమస్యలు తలెత్తకుండా కాపాడవలసిన అధికారులే ఇలాంటి దుశ్చర్యలకు, దుస్సంఘటనలకు, కులం మదంతో కులం అహంకారాన్ని ప్రదర్శిస్తూ ఇతరుల ప్రాణాలను తీయిస్తుండడం ఎంతటి దుర్మార్గమో దేశ ప్రజలు గమనించాలన్నారు.ఊసరవెల్లి ఆపదలో మాత్రమే రంగులు మారుస్తుందని కానీ మనుషులు అవసరాలను బట్టి రంగులు మారుస్తూ ఉండడంతో పాటు అవసరాలు లేకున్నా రంగులు మార్చే దుర్మార్గాలను ప్రదర్శిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.శూద్రులు(రెడ్డి వెలమ చౌదరి కమ్మర కుమ్మర వడ్రంగి శాల గౌడ చాకలి మంగలి మొదలగు సబ్బండ కులాలు అన్ని హిందూ మత గ్రంధాల ప్రకారం శూద్రులేనని వాళ్లకు వివాహం చేసిన పూజారి(బ్రాహ్మణుడు) తో వధువు మొదటి మూడు రాత్రులు గడిపే గర్భాధానం అనే దుర్మార్గపు ఆచారాన్ని 1819లోనే బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించిందని ఆడ జాతికి గౌరవం ఇవ్వని మత పిచ్చోళ్ళు కులపిచ్చోళ్ళు అర్థం చేసుకోవాలని సూచించారు.భూలోకంలో జన్మిస్తున్న మానవాళిలో కేవలం రెండే కులాలు అంటిపెట్టుకొని ఉంటాయని అందులో ఒకటి పురుషుడు కాగా రెండవది స్త్రీ అని సంబోధించారు.అలాంటిది ప్రాచీన కాలం లాంటి పనికిమాలిన సాంప్రదాయాన్ని కులతత్వపు భావాలను రెచ్చగొట్టడం చివరకు కులం పిచ్చి ముసుగులో ప్రజల ప్రాణాలను తీయడం ఎంతటి క్రూరమో నర మానవులకు ఇంకా అర్థం కాకపోవడం విచిత్రంగా ఉందన్నారు.గోపోళ్లం ఉన్నతమైన చదువులు చదువుకున్న వాళ్ళం అగ్రవర్ణాల కులంలో పుట్టిన వాళ్ళం అంటూ గొప్పలు చెప్పుకోవడమే తప్ప ప్రతి మనిషి రక్తకణాల్లో ప్రసరిస్తున్నది హిమోగ్లోవిన్ అనే ఎర్ర రక్తకణాలేనన్న సంగతిని మర్చిపోయి కులం పిచ్చితో రెచ్చిపోతున్నారని తెలిపారు.ఐపీఎస్ ఐఏఎస్ లాంటి ఉన్నత అధికారులే కులపిచ్చితనాన్ని ప్రదర్శిస్తే సామాన్యుల పరిస్థితి ఇంకెలా ఉండాలని నిలదీశారు.వాస్తవాలను గమనించాల్సి వస్తే పురాన్ కుమార్ ఐపీఎస్ క్రమశిక్షణ కలిగిన అధికారిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని షెడ్యూల్ కులానికి చెందిన అధికారి అయినప్పటికిని ఉన్నత వర్గాల్లో లేనటువంటి భావాలను వృత్తి ధర్మంలో ప్రజాసేవలో కనపరిచారని తన సతీమణి తెలియజేయడం గొప్పతనంగా భావించాలన్నారు. పురాన్ కుమార్ ఐపిఎస్ ముమ్మాటికి బలవంతపు ఆత్మహత్యతోపాటు హత్యగా కూడా భావించాల్సి ఉందన్నారు.కేవలం 2025లోనే ఇంతటి దిగజారుడు కుల రాజకీయాలను ఇంతటి దిగజారుడు మత రాజకీయాలను ఇంతటి దిగజారుడు కులపిచ్చోళ్లను ఇంతటి దిగజారుడు మత పిచ్చోళ్లను తయారుచేసి దేశంపై వదలడం ఎక్కడి సంస్కృతో ఎక్కడి ధర్మ గ్రంథమో ఎవరికి అంత చిక్కడం లేదన్నారు.ఒకవైపు కేరళ లాంటి రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ రద్దు పరచబడినందున ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పబడి ఉంటుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో పార్టీల ప్రభావం కన్నా ఆర్ఎస్ఎస్ ప్రభావమే గంతులు వేస్తుందని గుర్తు చేశారు.గమ్మత్తైన విషయమేమంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుండగా రాష్ట్రమంతా ఆర్ఎస్ఎస్ సమావేశాలు ఎప్పుడూ లేనంతగా మారుమోగిపోతున్నాయని తీవ్రంగా విమర్శించారు.షెడ్యూల్ కులాలకు చెందిన వాళ్లు ఎంతో కష్టపడితే గాని ఉన్నతమైన స్థితిలోనికి రాలేరనేది వాస్తవంగా గమనించాల్సిన విషయం అయినప్పటికీ ఇలా ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడ్డాక కులం పేరు “న” మతం పేరు”న” పైశాచిక దాడులు చేస్తూ ప్రాణాలు తీసుకునేలా పాల్పడడం ఎంతటి దుర్మార్గమో ఇలాంటివి పూర్తిగా నిషేధించబడాలన్నారు.71 సంవత్సరాల ముసలోడు సనాతన ధర్మం అంటూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై షూ విసిరివేయడం దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడిందని దీని వెనకాల బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలు లేవా అని సూటిగా నిలదీశారు.దేశోద్ధారకులకు ఉండవలసిన కులమేందో మతమేందో స్పష్టంగా తెలియజేయడని నిలదీశారు.11 సంవత్సరాలుగా లేని కులపిచ్చి మత పిచ్చి ఒక్కసారిగా దేశంపై రువ్వన తిరుగుతుందని దాని ముసుగులోనే ఇలాంటి ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు ఎంతోమంది కుల పిచ్చి దాడులను తట్టుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.12 పేజీల మరణ వాంగ్మూలం రాసుకున్న ఐపీఎస్ పురాన్ కుమార్ మరణానికి కారణాలేమిటో ప్రభుత్వాలు దేశ ప్రజలకు తెలియజేయాలన్నారు.రక్తాలు తోడేస్తున్న మతపిచ్చి దాడులను కుల పిచ్చి దాడులను పూర్తిగా నిర్మూలించబడాలన్నారు.మతిస్థిమితం కోల్పోతున్న ప్రతి వ్యక్తి మతం పిచ్చిలో జీవిస్తుండడం పచ్చి మూర?త్వం అన్నారు.మతిస్థిమితం కోల్పోతున్న ప్రతి మనిషి కులం పిచ్చిలో జీవిస్తూ ఉండడం అంతే మూర?త్వమన్నారు.కుల పిచ్చితో దాడులు చేసిన అధికారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పార్లమెంటులో గాని అసెంబ్లీలో గాని షెడ్యూల్ కులాలకు చెందిన ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాజ్యసభ సభ్యులు బలపరచకుండానే ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్నారంటూ నిలదీశారు. పురాన్ కుమార్ ఐపీఎస్ ఇతర అధికారులన్న ఎందులో తక్కువ కాదన్నారు.ప్రపంచ దేశాల్లో కులాలకు పెద్దగా ప్రాధాన్యత లేదని కేవలం భారతదేశంలోనే ఇంతటి కులపిచ్చోళ్లను చూస్తున్నందుకు సిగ్గుపడాలన్నారు.రాజకీయంగా సహకరించకపోతే ఎవరిని వదిలేలా లేరని క్రింది స్థాయి కులాలపై జరుగుతున్న దాడులు హత్యలు స్పష్టం చేస్తున్నాయన్నారు.రాజకీయ స్వార్థం కోసం రంప రాక్షసుల కన్నా హీనమైన మనుషులను తయారు చేయడం ప్రభుత్వాలు మనవాద శక్తులు మతోన్మాద శక్తులు ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు.దేశ ప్రజలు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో జీవించడానికి అన్ని వర్గాల రాజకీయాలు అన్ని ప్రభుత్వ వ్యవస్థలు ఒక్కతాటిపైకి వచ్చి సహాయ సహకారాలు అందించాలన్నారు.ఇంకెంతకాలం కులం మత్తులో మతం మత్తులో జీవిస్తారో తెలియదు కానీ సున్నితమైన మనస్తత్వం కలిగిన అధికారులు, ప్రజలు, సామాన్యులు, కులపైచాచిక వ్యక్తుల దాడుల్లో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు.రాజ్యాంగాన్ని మారుద్దామనే సోయలేని వెధవలకు స్త్రీ జాతిని గౌరవించలేని పురాతన సాంప్రదాయాలను మళ్లీ కొనసాగిద్దామని దేశ ప్రజలను జీవంతిస్తుండడం ఎంతవరకు సబబో అర్థం చేసుకోవాలన్నారు.ప్రభుత్వాలు పాలిస్తున్నది ప్రజలను రక్షించడానికి ప్రజల ప్రాణాలు తీయడానికా స్పష్టత లేకుండా పోతుందని ప్రస్తుతం జరుగుతున్న దేశ పరిస్థితులను గమనిస్తుంటే ప్రజల ప్రాణాల కన్నా ప్రభుత్వాల స్వార్ధ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు.ఇకనైనా ప్రజలంతా స్వేచ్ఛగా జీవించే విధంగా రాజ్యాంగ హక్కులు కల్పించబడినట్లుగా ప్రభుత్వాలు పాలించాలని అలాంటి పాలన కొనసాగించడం వల్ల ఇలాంటి ఐఏఎస్,ఐపీఎస్ అధికారులను దేశ భవిష్యత్తు నిర్మాణం కోసం కాపాడుకోగలమని సూచించారు.

# అధికారులే కబ్జాదారులా?





**కాపాడాల్సిన అధికారులే కబ్జాలపాలు చేస్తున్నారు**

**ప్రభుత్వ భూమని తెలిసినప్పటికీ పైరవీలకు తలొంచుతున్నారు**


**అధికారుల తీరు పట్ల స్థానిక ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు**

**పట్టించుకోని అధికారులతో పోరాడుతున్న స్థానికులు**

**అధికారం కబ్జా చేయిస్తే నిజాయితీ కూల్చేస్తుంది జాగ్రత్త**

హైదరాబాద్ జై భీమ్ న్యూస్:

ప్రభుత్వ భూములను కబ్జా చేయాలనే తలంపు అహంకారంతో కూడిన అధికారుల వల్ల మాత్రమే సాధ్యమవుతుందని హైదరాబాద్ లోని నాచారం అన్నపూర్ణ కాలనీ సర్వేనెంబర్ 106,107 ప్రభుత్వ భూమిగా నిర్ధారించి జిహెచ్ఎంసి పరిధిలో లేఅవుట్ నిర్వహించిన ప్రభుత్వం పార్కు కోసం కేటాయించబడిన స్థలాన్ని అధికారుల ప్రమేయం లేకుండా ఎలా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అనేది తీవ్రమైన చర్చకు దారి తీసింది.స్థానిక ప్రజలు ప్రభుత్వ భూమి పార్కు స్థలమని పలుమార్లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నప్పటికీ నిర్మాణాలపై చర్యలు తీసుకోవలసిన అధికారులు మౌనం ప్రదర్శిస్తుండమే కాకుండా రాజకీయ ఒత్తిళ్లకు లొంగి పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తులకు నేరుగా సహకరిస్తుండడం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నడమే కాకుండా కాలనీవాసుల మనోభావాలను పూర్తిగా దెబ్బతీస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ ప్రాంతంలోనే ఒకవైపు అక్రమ నిర్మాణాలను హైడ్రా ఎక్కడికక్కడ కూల్చివేస్తుంటే మొద్దుబారిన మున్సిపల్ అధికారుల పుణ్యమా అని పార్క్ కోసం కేటాయించిన స్థలంలో కబ్జాల నిర్వహిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.మున్సిపల్ శాఖ చట్టాలకు వెంచర్ మ్యాప్ ఆధారాలకు పూర్తి విరుద్ధమని తెలిసినప్పటికిని భయం లేకుండా కబ్జా చేయడం అనేది ఎంతటి నేరమో అధికారులు గుర్తుకు గాక పోవడంతో కబ్జాదారులు అక్రమంగా చొరబడి కబ్జాలు చేస్తుండడం చక చక ఒకదాని వెంట మరొకటి జరిగిపోతుందని స్థానిక ప్రజలు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పార్కు స్థలంలో కబ్జాదారులకు రిజిస్ట్రేషన్ ఎలా జరిగాయి అనుమతులు ఎలా మంజూరు చేయబడ్డాయో అధికారులు ఎందుకు మౌనం ప్రదర్శిస్తున్నారు అనేటటువంటి ప్రధానమైన అనుమానాలపై ‘జిహెచ్ఎంసి రెవెన్యూ శాఖ అధికారులు ఎలాంటి ఆధారాలను తెలుపకుండా రహస్యంగా నిలువరిస్తూ అక్రమ కబ్జా నిర్మాణాలకు దండిగా సహకరిస్తున్నారని స్థానికవాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.కబ్జాలు చేయబడుతున్న భూములలో అధికారులకు లావాదేవీలు ఉన్నందున మౌనంగా ఉంటున్నారని స్థానిక వాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.అధికారులకు నిజాయితీ ఉంటే తక్షణమే కబ్జా నిర్మాణం ఆపి చర్యలు చేపట్టాలని లేదంటే రాష్ట్రస్థాయిలో పార్కు స్థలంపై ధర్నాలకు పిలుపునిస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. అధికారం అనే అహంకారంతో కబ్జాలు నిర్వహించడం తీవ్రమైన ప్రమాదం అని దారుణంగా తేలిపోతుందని అనవసరంగా ప్రభుత్వ పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టొద్దని స్థానికులు బలంగా హెచ్చరిస్తున్నారు.స్థానిక పోలీసు అధికారుల స్పందించి ఇటు మున్సిపల్ అధికారులు అటు కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.



hmda

HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
District Commercial Complex, Tarnaka, Hyderabad
LAND USE INFORMATION

Letter No : 024052/LU/P5/HMDA/25052019 Date : 31 May, 2019

To,
RMSK MURTHY
P.NO 60, HNO 4-7-10/60, ANNAPURNA COLONY, RAGHAVENDRA NAGAR , NACHARAM
500076

Sir / Madam,

Sub:-HMDA - Furnishing of Land Use Information.
Ref:-Your application No. 024052/LU/P5/HMDA/25052019,dated: 25 May, 2019.

With reference to your application cited, the details of Land Use Information as per statutory provisions of Extensive Modification to the Master Plan of HUDA AREA (excluding the erstwhile MCH area and the newly extended area of Huda) notified by the Government vide G.O.Ms.No.288, MA dt:03.04.2008 is furnished hereunder:

| Survey No. | Land Use |
|---|---|
| 106 | : Major Part Residential Use Zone and Minor Part Open Space (Buffer) Use Zone. |
| 107p | : Sy.No.107 is Major Part Residential Use Zone and Minor Part Open Space (Buffer) Use Zone. |
| VILLAGE | : Nachaaram |
| MANDAL | : Uppal |
| ZONE SEGMENT | : Medchal-Malkajgiri |
| DISTRICT | : Zone-2 Ghatkesar |

NOTE:

1. This information does not bar any public agency or department including the HMDA from acquisition of Lands for Public purpose or from converting the Land Use at any time as per the Law.
2. This information shall not be used as the proof of any title to the Land.
3. This information shall not be used as the sole reason for obtaining exemption from the provisions of U.L.C.Act.1976.
4. This information does not provide any development permission under the APUA (Dev) Act.1975./HMDA Act 2008
5. Land use information does not guarantee that any Lay-Out or Building permission will be granted by competent authority. Any Building/Lay-Out permission will have to examined and granted by competent authority based on Building/Lay-Out/Land use Rules and conditions.
6. This letter is solely for information purpose only.
7. The Land Use Certificate is given on the Basis of Cadastral data shown in MDP-2031
8. The Water bodies shall also be read as per revenue records.

**కబ్జాలే మా హక్కు త్వరలో......**

# మద్యం టెండర్లకు దరఖాస్తులు కరువు.. అధికారులు దిగ్భ్రాంతి

**గతేడాది 1.31 లక్షల దరఖాస్తులు..**

**ఈసారి కేవలం 1581 మాత్రమే!**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణలో మద్యం దుకాణాల గడువు ముగియనున్న నేపథ్యంలో కొత్త టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలికినప్పటికీ, దరఖాస్తుల సంఖ్య ఆశించినంతగా రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. గత ఏడాది మద్యం టెండర్లకు మొత్తం 1.31 లక్షల దరఖాస్తులు రాగా, ఈసారి రెండు వారాలుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నా కేవలం 1,581 దరఖాస్తులు మాత్రమే రావడం అధికార వర్గాలను ఆలోచనలో పడేసింది. ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యాపారులను ప్రోత్సహిస్తూ “దయచేసి దరఖాస్తు చేయండి... మద్యం వ్యాపారాన్ని మించిన లాభదాయక రంగం లేదంటూ” ప్రచారం చేసినా, స్పందన మాత్రం చల్లగానే ఉందని తెలుస్తోంది. ఈ ఏడాది కూడా భారీ ఆదాయం వస్తుందని, దాదాపు ?3,000 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం అంచనా వేసినప్పటికీ, దరఖాస్తుల సంఖ్య తగ్గిపోవడంతో ఆ లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యమవుతోంది. వర్గాల సమాచారం ప్రకారం, గత ఏడాది ?2 లక్షలుగా ఉన్న దరఖాస్తు ఫీజును ఈసారి ?3 లక్షలకు పెంచడం వల్ల వ్యాపారులు ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. దరఖాస్తుల స్వీకరణకు కేవలం 10 రోజుల గడువు మాత్రమే ఉండటంతో, ప్రభుత్వం అంచనాలను చేరుకోవాలంటే రోజుకు కనీసం 10,000 దరఖాస్తులు రావాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అదే సమయంలో, గతంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చి ఉండగా, ఈసారి ఆ రాష్ట్రాల నుండి కూడా తక్కువగా రావడం మరో కారణంగా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు.

# కే.టీ.ఆర్ వేసిన పరువునష్టం కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన కొండా సురేఖ

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

కోర్టుకు రాకుండా ఉంటున్న కొండా సురేఖపై గత నెల 24న మండిపడ్డ నాంపల్లి కోర్టు. వరుసగా మూడుసార్లు కోర్టుకు రాకుండా డుమ్మా కొట్టిన కొండా సురేఖ.. దీంతో ఆమెపై మండిపడ్డ కోర్టు. దీంతో ఈరోజు నాంపల్లి కోర్టుకు వ్యక్తిగతంగా హాజరైన కొండా సురేఖ. తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదు అంటూ కోర్టుకు తెలిపిన సురేఖ. అక్టోబర్ 30కి విచారణ వాయిదా వేసిన కోర్టు.



# బిఆర్ఎస్, బిజెపిల ద్రోహం

**చట్టం చేకుండా అడ్డుకున్న రెండు పార్టీలు**

**మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):

రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించిచడంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిసి బిల్లును అడ్డుకున్నదే బిజెపి అన్నారు. బిజెపిని నిలదీయమాల్సిన అసవరం ఉందన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ – బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ చిత్తశుద్ధితో చట్టం చేసిందన్నారు. అడ్డుకున్నదే బిజెపి అన్నారు.

# న్యాయవ్యవస్థలో బిసిలు రావాల్సి ఉంది

**తమవారు లేకపోవడంతోనే అన్యాయం**

**బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం**

**మాజీ ఎంపి విహెచ్, ఆది శ్రీనివాస్‌ల ఆవేదన**

హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):

బీసీ రిజర్వేషన్ల అంశంపై మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడుతూ...కోర్టు తీర్పు చాలా బాధ కలిగించిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారిఖ్ పే తారిఖ్ అని కోర్టు మరో తారిఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం' అని అన్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీఎంతో సమావేశం కానున్నారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. న్యాయనిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ స్టేపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ కోసం భవనాలను పరిశీలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





### సెంటర్ ఏర్పాటుకు సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ నగరంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్ఎస్) వెల్నెస్ సెంటర్ స్థాపనకు కృషి చేస్తున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గురువారం స్వయంగా క్షేత్రస్థాయిలో భవనాలను పరిశీలించారు. ఇటీవల కలెక్టర్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో పలు భవనాలను పరిశీలించి, ఎంపిక చేసిన భవనాల వివరాలను ఎంపీ డా. కావ్య హైదరాబాదులోని హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్ అడిషనల్ డైరెక్టర్ రోహిణి గారికి తెలియజేస్తూ, సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనాల ఎంపికను త్వరితగతిన పూర్తి చేయాలని సీజీహెచ్ఎస్ డైరెక్టర్‌కి సూచించారు. ఈ క్రమంలో గురువారం సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ రోహిణి హనుమకొండ చేరుకుని ఎంపీ డా. కడియం కావ్యతో కలిసి పలు ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. హనుమకొండలోని కాజీపేట డివిజన్ మున్సిపల్ కార్యాలయం, దూరదర్శన్ కార్యాలయంతో పాటు వసతి గృహం, వరంగల్ పాత కలెక్టర్ వసతి గృహం, కుడా కార్యాలయాలను సందర్శించి వాటి స్థితిగతులు, సౌకర్యాలు, విస్తీర్ణం వంటి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కావ్య అధికారులు, ఇంజనీర్లతో కలిసి సెంటర్‌కు అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. భవనం ఎంపిక ప్రక్రియను తక్షణం పూర్తి చేసి సెంటర్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్ అధికారులకు ఎంపీ డా.కడియం కావ్య సూచించారు. తరువాత హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో పెన్షనర్లు డా. కడియం కావ్యను కలిసి సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ మంజూరుకు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే భవనాల పరిశీలనకు డైరెక్టర్ తో ముందడుగు వేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డా.అప్పయ్య, సీజీహెచ్ఎస్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామాకు మట్టెవాడ విద్యార్థులు ఎంపిక






### వైభవంగా మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీలు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

దక్షిణ భారత సైన్స్ డ్రామా ఫెస్టివల్–2025లో భాగంగా జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీలు గురువారం మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. "మానవాళి శ్రేయస్సు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే ప్రధాన అంశంతో జరిగిన ఈ పోటీలను జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని శాస్త్రీయ ఆవిష్కరణలు, సామాజిక సందేశాలతో కూడిన నాటికలను ప్రదర్శించారు. శాస్త్రీయ రంగంలో మహిళలు, స్మార్ట్ వ్యవసాయం, డిజిటల్ ఇండియా, అందరికీ పరిశుభ్రత, గ్రీన్ టెక్నాలజీ వంటి ఉప అంశాలపై 30 నిమిషాల నిడివి కలిగిన నాటికలు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థుల ప్రదర్శనలను విశ్రాంత ఉపాధ్యాయుడు రెహమాన్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీమతి మాణిక్య రేఖ, డాక్టర్ స్వప్న, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు సురేష్ బాబు న్యాయనిర్ణేతలుగా తీర్పునిచ్చారు. మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పరిశుభ్రతే పరమాత్ముడు నాటిక ప్రథమ స్థానంలో నిలిచి, ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్టీలో జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు ఎంపికైంది. ఖిలావరంగల్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రదర్శించిన స్మార్ట్ వ్యవసాయం ద్వితీయస్థానం, రాయపర్తి మండలం కొలనుపల్లి జడ్పీ హైస్కూల్ ప్రదర్శించిన "అందరికీ పరిశుభ్రత తృతీయ స్థానం సాధించాయి. ముగింపు వేడుకల్లో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అతిథులుగా పాల్గొని విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆమోదించబడిన 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించడంలో సైన్స్ డ్రామాలు అత్యంత ప్రభావవంతమైన వేదికలు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సమూహనైపుణ్యం, సృజనాత్మకత పెంపొందించడంలో ఇవి సహాయకం అవుతాయి," అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ పర్యవేక్షించగా, జిల్లా సైన్స్ రిసోర్స్ పర్సన్లు కృష్ణ, రాజు, సంతోష్, పరమేశ్వర్ పోటీల నిర్వహణలో భాగమయ్యారు. వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు రంగురంగుల వేషధారణలతో వేదికను కళకళలతో నింపారు.

# కమలాపూర్‌లో పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమం నిర్వహణ





### అక్టోబర్ 12న జిల్లాలో బూత్ స్థాయిలో పోలియో చుక్కల పంపిణీ ప్రారంభం

**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

ఈ నెల 12వ తేదీ ఆదివారం నుండి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, కమలాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నాగరాజు పాల్గొని కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో పల్లె దవాఖాన వైద్యాధికారులు మానస, రోహిత్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ – పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఆదివారం రోజున బూత్ స్థాయిలో చుక్కలు వేయగా, ఆ రోజు మిగిలిన పిల్లలకు సోమ, మంగళవారాల్లో ఇంటింటికీ తిరిగి చుక్కలు వేయడం జరుగుతుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఐదు జిల్లాల్లోనే పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. వలస జనాభా ఎక్కువగా ఉన్న ఈ జిల్లాల్లో పోలియో వైరస్ తిరిగి ప్రవేశించే అవకాశం ఉండటంతో జాగ్రత్త చర్యగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. భారతదేశం 2014 నుండి పోలియో రహిత దేశంగా ఉన్నప్పటికీ, సరిహద్దు దేశాల ప్రభావం దృష్ట్యా నిరంతర జాగ్రత్త అవసరమని ఆయన సూచించారు. శిక్షణలో పోలియో బూత్ నిర్వహణ, వ్యాక్సిన్ కోల్డ్‌చైన్ పరిరక్షణ, ఇంటింటికీ పోలియో చుక్కల పంపిణీ, అర్హత కలిగిన పిల్లలందరికీ చుక్కలు అందేలా చూడటం, రికార్డు నిర్వహణ, పర్యవేక్షణ, నివేదికల పంపిణీ విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల్లో పోలియోపై అవగాహన పెంపు కోసం సమాజంలోని అన్ని వర్గాల సహకారం అవసరమని వైద్యాధికారి పిలుపునిచ్చారు.

# టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 3.0 ప్రారంభం

### యువతలో అవగాహనకు 60 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పొగాకు వ్యసనానికి వ్యతిరేకంగా యువతలో అవగాహన పెంచేందుకు "టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 3.0" కార్యక్రమం నేటి నుండి ప్రారంభమైంది. ఈ క్యాంపెయిన్ డిసెంబర్ 8 వరకు 60 రోజులపాటు కొనసాగనుంది అని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పొగాకు వినియోగంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు, చర్చా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ – పొగాకు, దానికి సంబంధించిన ఉత్పత్తులు గుట్కా, ఖైని, జర్దా, సిగరెట్, బీడీ, పాన్ మసాలాలు వంటివి ఆరోగ్యానికి ప్రమాదకరమని, ఇవి నోరు, గొంతు, ఊపిరితిత్తులు, గుండె, ప్రేగుల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తాయి. యువత ముఖ్యంగా వీటికి బానిసలవకుండా జాగ్రత్త పడాలి," అని సూచించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. పాఠశాల పరిధిలో 100 గజాల దూరంలో పొగాకు ఉత్పత్తుల షాపులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే బహిరంగ ప్రదేశాల్లో పొగాకు వినియోగాన్ని అరికట్టాలని సూచించారు. కార్యక్రమం అనంతరం ఎన్జీవోస్ కాలనీ కూడలిలో పాల్గొన్న ప్రజలకు "పొగాకు మానేద్దాం %–% ఆరోగ్యాన్ని కాపాడుదాం" అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, వైద్యాధికారి డాక్టర్ మాలిక, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, సోషల్ వర్కర్ నరేష్, హెల్త్ సూపర్వైజర్ గోవర్ధన్ రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ మానస, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలసిన మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

### రాష్ట్ర భద్రతా, నేర నియంత్రణ వ్యూహాలపై చర్చ



**హైద్రాబాద జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ ఏడీజీ విజయ్ కుమార్ను మహబూబాబాద్ జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులు, ఇంటెలిజెన్స్ వింగ్‌తో జిల్లా పోలీసు వ్యవస్థ సమన్వయం, నేర నియంత్రణ, సాంకేతిక సమాచార వినియోగం వంటి అంశాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ ి జిల్లాలో ప్రజల భద్రత, నేర నియంత్రణ, ముఖ్యంగా సైబర్ నేరాలు, స్మగ్లింగ్, గంజాయి రవాణా, మోసపూరిత ఆన్‌లైన్ చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. పోలీస్ దళం సాంకేతికంగా మరింత బలోపేతం కావడం కోసం రాష్ట్ర స్థాయి ఇంటెలిజెన్స్ విభాగం మార్గదర్శకత్వంలో చర్యలు కొనసాగుతున్నాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఏడీజీ విజయ్ కుమార్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌కి జిల్లా స్థాయిలో తీసుకుంటున్న సమగ్ర నేర నియంత్రణ చర్యలను ప్రశంసించారు. అలాగే రాష్ట్ర ఇంటెలిజెన్స్ వింగ్ మరియు జిల్లా పోలీస్ యంత్రాంగం మధ్య సమన్వయాన్ని మరింత బలపరచాలని సూచించారు. సమావేశంలో రహదారి భద్రత, సున్నిత ప్రాంతాల్లో పర్యవేక్షణ, డ్రోన్ సర్వేలెన్స్ వినియోగం, దొంగతనాలు మరియు అక్రమ రవాణా నిరోధంపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. సూక్ష్మ సమాచార సేకరణ, ప్రజా చైతన్య కార్యక్రమాలు, గ్రామస్థాయి పోలీసింగ్ బలోపేతం ద్వారా నేరాలను అరికట్టేందుకు భవిష్యత్తులో మరిన్ని సంయుక్త చర్యలు చేపట్టాలని ఇద్దరు అధికారులు అభిప్రాయపడ్డారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# జిల్లాకు చేరుకున్న స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు






**జై భీమ్ న్యూస్ ( వరంగల్)**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో వరంగల్ జిల్లాకు సాధారణ పరిశీలకులు శృతి ఓఝా ఐఏఎస్, వ్యయ పరిశీలకులు డి శ్రీనివాస్ లు గురువారం వరంగల్ జిల్లాకు చేరుకోగా వారికి స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ సంధ్యారాణి పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది శిక్షణ , ఎస్ ఎస్ టి, చెక్ పోస్టుల ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సజావుగా పోలింగ్ నిర్వహణకు తీసుకొంటున్న చర్యలు, శాంతి భద్రతలు, ఎన్నికల వ్యయ , తదితర అంశాలపై వివరించారు. జడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల విధానాన్ని తెలుసుకోనున్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ వరంగల్ జిల్లాలో తొలి విడత ఎం.పీ.టీ.సీ, జెడ్.పి.టీ.సీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 5 మండలాలైన గీసుగొండ, సంగె%శీ%, పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి, జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధిలోని 64 ఎంపిటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో గీసుగొండ, మండల కేంద్రం లోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై ప్రదర్శించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని ఆర్.ఓలకు సూచించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ కృష్ణ వేణి, తహసీల్దార్ రియజోద్దీన్ స్థానిక అధికారులు ఉన్నారు.

# నేడు తెలంగాణ బంద్

**బందును విజయవంతం చేయండి**

**టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ యాదవ్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 ను హైకోర్టు నిలిపివేయడంతో, దీనికి నిరసనగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించాలని నిర్ణయించింది. గురువారం టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ ముదిరాజ్ నేతృత్వంలో జరిగిన టిఆర్పి ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ – ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, బీసీ ఉద్యోగులు, న్యాయవాదులు, వైద్యులు, మేధావులు, ప్రజా సంఘాలు అందరూ ఏకతాటిపైకి వచ్చి బంద్ విజయవంతం చేయాలని కోరారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు మా పోరాటం కొనసాగుతుంది అని రజిని కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా టిఆర్పి నాయకులు పెండల సంపత్, పటేల్ జంగిలి శ్రీనివాస్, పోలు రాజు, పల్లకొండ చందు, మాదం నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మాస్టర్ మైండ్ హైస్కూల్ వద్ద తల్లిదండ్రుల ధర్నా

**నల్లగొండ జై భీమ్ న్యూస్**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైండ్ హై స్కూల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ఈరోజు ధర్నా చేపట్టారు. కొన్ని రోజుల క్రితం జరిగిన దుర్ఘటనలో ఆ పాఠశాల బస్సు కింద పడి ఒక చిన్నారి దుర్మరణం చెందగా, దానిపై చర్యలుగా విద్యాశాఖ అధికారులు పాఠశాలను సీజ్ చేశారు. స్కూల్ మూసివేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రయత్నించినా, విద్యా సంవత్సరం చివరి దశలో ఉండటంతో ఆ పాఠశాలలు చేర్పించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పిల్లలకు మాస్టర్ మైండ్ స్కూల్ తప్ప మరో దిక్కు లేదు, వెంటనే రీ ఓపెన్ చేయాలి, అంటూ తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం మరియు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు స్కూల్ తిరిగి ప్రారంభించేందుకు అనుమతులు ఇచ్చినా, అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని, పాఠశాలను వెంటనే తెరవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూ, స్కూల్ ముందు బైఠాయించారు.



# ఏటీసీ కేంద్రాలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్ స్నేహ శబరీష్

**ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని అభివృద్ధి పనులను పరిశీలన**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో సాంకేతిక విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో (ఏటీసీ) జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నెలకొల్పిన హనుమకొండ, కాజీపేట, వరంగల్ ఏటీసీ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులను పరిశీలించడంతో పాటు, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – ఏటీసీ కేంద్రాల్లో కోర్సులకు అనుగుణంగా అవసరమైన యంత్ర పరికరాలు, టూల్స్ అందుబాటులో ఉండాలి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వనరులను సమకూర్చాలి అని పేర్కొన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు ఆలస్యం చేయకుండా వారం నుంచి పది రోజుల్లో పూర్తి చేయాలని ఆమె సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి. సీతారాములు, హనుమకొండ ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ ప్రిన్సిపల్ జి. సక్రు, కాజీపేట ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వరంగల్ ఇన్‌ఛార్జ్ ఓంకార్, టీజీఐఐసీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిఘటనకు ప్రతీకగా చె గువేరా : డా. వలి ఉల్లా ఖాద్రీ

**చె గువేరా 58వ వర్ధంతి సందర్భంగా వరంగల్‌లో నివాళులు**



**వరంగల్ జై భీమ్ న్యూస్**

విప్లవ వీరుడు, క్యూబా మాజీ పరిశ్రమల మంత్రి కామ్రేడ్ చె గువేరా 58వ వర్ధంతి సందర్భంగా, అఖిల భారత యువ సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ గురువారం వరంగల్ నగరంలోని రాణి రుద్రమాదేవి విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన డా. వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ – తన హత్యకు దశాబ్దాలు గడిచినా, చె గువేరా ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది అణగారిన ప్రజలకు ప్రతిఘటనకు చిహ్నంగా నిలుస్తూనే ఉన్నాడు అని అన్నారు. చె గువేరా అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా ప్రతిఘటనకు ప్రతీకగా నిలిచిన విప్లవకారుడని, ఆయన శాంతి, న్యాయం, సమానత్వం అనే సిద్ధాంతాల పట్ల ఉన్న అచంచల నిబద్ధత ప్రపంచవ్యాప్తంగా యువతకు స్ఫూర్తిగా మారిందని తెలిపారు. అతను తక్కువ వయసులోనే మరణించినప్పటికీ, ఆయన విప్లవాత్మక ఆత్మ ఇప్పటికీ సజీవంగా ఉందని, దోపిడీ వ్యవస్థలను సవాలు చేయాలనే ధైర్యాన్ని తరతరాల యువతలో నింపుతోందని అన్నారు. 1928 జూన్ 14న అర్జెంటీనాలోని రొసారియోలో జన్మించిన చె గువేరా, వైద్య విద్యార్థిగా ఉన్న సమయంలో పేదరికం, అసమానతలను ప్రత్యక్షంగా చూశారని, ఈ అనుభవమే ఆయనను విప్లవ మార్గంలో నడిపిందని వివరించారు. ఫిడెల్ కాస్ట్రో నాయకత్వంలోని క్యూబా విప్లవం ఆయనకు ప్రేరణగా మారి, న్యాయం, సమానత్వం, ఐక్యత ఆధారిత సమాజ నిర్మాణం కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్కా శుదీర్, నాయకులు ఖాదర్ అలీ, జగదీష్, మతీన్ కకా, మొ. యూసుఫ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యన్.ఎస్.సి. కాలేజీకి మైక్రోటెక్ శిక్షణ ప్రారంభం

**వింగ్ కమాండర్ అశిన్ బి. ధుమ్నే**

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

విద్యార్థి దశలోనే విభిన్న శిక్షణలు అందించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందేలా చర్యలు తీసుకుంటున్నామని యన్.ఎస్.సి. కాలేజ్ ప్రిన్సిపాల్ తెలిపారు. యన్.ఎస్.సి. కాలేజీ ఆధ్వర్యంలో వింగ్ కమాండర్ అశిన్ బి. ధుమ్నే ఆధ్వర్యంలో మైక్రోటెక్ శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వింగ్ కమాండర్ అశిన్ బి. ధుమ్నే మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి సాంకేతిక రంగంలో అవకాశాలు కల్పించడమే మైక్రోటెక్ శిక్షణ లక్ష్యమని అన్నారు. టేక్ ఆఫ్, లాండింగ్, ఫ్లయింగ్, ఇంజిన్ వంటి విభాగాలపై ప్రత్యక్ష శిక్షణ (ప్రాక్టికల్ ట్రైనింగ్) ఇవ్వబడుతుందని తెలిపారు. కాలేజీ డైరెక్టర్ భానుసా రెడ్డి మాట్లాడుతూ మొత్తం 55 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని తెలిపారు. ఇలాంటి శిక్షణలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ప్రావీణ్యం పెంపొందించడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యన్.ఎస్.సి. కాలేజీ ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామిక తెలంగాణకై పోరాడుదాం

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ దినోత్సవ సభ

**జనగాం జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం జనగాం జిల్లా అధ్యక్షుడు కుమార్ స్వామి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతి బచావో రాష్ట్ర బాధ్యుడు డా. ఎం. వెంగళరెడ్డి, రామ్ బ్రహ్మం, టీపీఎఫ్ రాష్ట్ర నాయకురాలు బి. రమాదేవి, న్యూ డెమొక్రసీ నాయకుడు గంగుల దయాకర్, పిడిఎం నాయకుడు క్రాంతి, పౌరహక్కుల సంఘం ప్రతినిధి ప్రవీణ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ – ప్రాంతేతరుడు దోపిడి చేస్తే ప్రాంతం దాటేదాక పారదోలుదాం, ప్రాంతీయుడే దోపిడి చేస్తే ప్రాంతంలోనే పాతర వేయాలి" అనే నినాదంతో పుట్టిన తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమం నేడు పాలకుల వశమై ప్రజల ఆశయాలను వమ్ము చేసిందని తీవ్రంగా విమర్శించారు. పాలక వర్గాల దోపిడి, అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయం, ఆదివాసీల హక్కుల హరణం, నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు అన్ని ఇవి తెలంగాణ ప్రజాస్వామిక విలువలను నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. బంగారు తెలంగాణ పేరుతో మాయాజాలాలు, యాగాలు, బుకాయింపులు, దౌర్జన్యాలు చోటుచేసుకుంటున్నాయి. చైతన్యపు తెలంగాణగా మారాల్సిన ఈ రాష్ట్రం, పాలకుల స్వార్థ రాజ్యంగా మారింది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వక్తలు




మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ భూసంపదను కార్పొరేట్లకు అప్పగిస్తూ ఆపరేషన్ కగార్ పేరుతో క్రూర యుద్ధాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. తెలంగాణలో కూడా ఆదివాసీల భూములు లాక్కోవడం, పంచాయతీ చట్టాలను ధిక్కరించడం, పునర్విభజన పేరుతో గిరిజన ప్రాంతాలను మైదానాల్లో కలపడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అంతేకాక, తెలంగాణలో నిరంకుశ పాలన, అభిప్రాయ స్వేచ్ఛపై దాడులు, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే కొత్త ప్రజా ఉద్యమం అవసరమని పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం, ప్రజల మౌలిక హక్కుల రక్షణ కోసం, ఆదివాసీ%–%అణగారిన వర్గాల అస్థిత్వం కోసం పోరాడుదాం అని వక్తలు ఏకస్వరంతో నినదించారు. ఈ కార్యక్రమంలో దొమ్మాటి ప్రవీణ్ కుమార్, ఓం బ్రహ్మం, యాకరా సోమన్న, సదానందం, వెంకన్న, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సైన్స్ డ్రామా పోటీలు

### హనుమకొండ జిల్లా సైన్స్ కేంద్రంలో ఉత్సాహంగా నిర్వహణ






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా సైన్స్ కేంద్రంలో గురువారం దక్షిణ భారత సైన్స్ డ్రామా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. 'హైజిన్ ఫర్ ఆల్ (అందరి కోసం పరిశుభ్రత)' అనే అంశంపై తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల, శాయంపేట విద్యార్థులు ప్రదర్శించిన డ్రామా అత్యుత్తమ ప్రదర్శనగా ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి అధ్యక్షత వహించారు. విద్యార్థుల్లో సామాజిక సమస్యలను విజ్ఞానశాస్త్ర దృక్కోణంలో అర్థం చేసుకుని వాటి పరిష్కార మార్గాలను ప్రజలకు చేరవేయడానికి సైన్స్ డ్రామాలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గుణాత్మక విద్య సమన్వయకులు డా. బండారు మన్మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ అంతర్గత ప్రతిభను వెలికితీయాలని సూచించారు. పోటీల్లో విజేతలకు బహుమతులను లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ అధ్యక్షులు టి. రమేష్ బాబు, సభ్యుడు ప్రభాకర్ అందజేశారు. న్యాయనిర్ణేతలుగా రంగస్థల, సినీ నటుడు బిటవరం శ్రీధర స్వామి, చెడుపాక రాములు వ్యవహరించారు. ఈ కార్యక్రమం అనంతరం పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

## కే.యూ లో స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ కోర్సు కై దరఖాస్తు నమోదు

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**

విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) ఆధ్వర్యంలో 40 రోజుల "స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్" కోర్సు అక్టోబర్ 15వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నట్లు, ఆసక్తి ఉన్న విశ్వవిద్యాలయ విద్యార్థులు కోర్సుకు నమోదు కోసం ?200 (రెండు వందలు మాత్రమే), బోధనేతర సిబ్బంది, ఇతర విద్యార్థులు, గృహిణీలు, ఇతర ఆసక్తి కలిగిన వ్యక్తులు ?1500 (ఒక వేల ఐదు వందలు మాత్రమే) ఫీజుతో ప్రిన్సిపాల్ నాన్ యూనివర్సిటీ ఫండ్ లో అక్టోబర్ 13 వ తేదీ లోపు చెల్లించి, ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించాలని కోరుతూ విశ్వవిద్యాలయ సెల్ట్ డాక్టర్ ఆర్. మేఘనా రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఈనెల 5 నుండి 12 తేదీ వరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాలు






**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

సమాచార హక్కు చట్టం– 2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి నుండి రాష్ట్ర గవర్నర్ జిష్ను దేవ్ వర్మ పాల్గొని సందేశాన్ని వర్చువల్ గా అన్ని జిల్లా కలెక్టర్లలో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు జిల్లా కలెక్టర్ జి.సంధ్యారాణి , డిఆర్ఓ విజయలక్ష్మి లతో పాటు జిల్లా అధికారులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా ఆర్టిఐ 2005 వారోత్సవాలలో జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ఆర్టిఐ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కోరిన సమాచారాన్ని నిష్పక్షపాతంగా పారదర్శకంగా అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కార్యాలయాలలో ఆర్టిఐ సమాచారం అధికారులు పిఎఒ, పిఓ ల పేర్లు వివరాలు టెలిఫోన్ నంబర్లతో సహా పూర్తి సమాచారం ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ విశ్వ ప్రసాద్, జిల్లా అధికారులు, పి.ఐ.ఓ.లు, ఎ.పి.ఐ.ఓ.లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పొగాకు నియంత్రణ అవగాహనా సదస్సు

### సికేఎం డిగ్రీ కళాశాలలో నిర్వహణ






**దవరంగల్ జై భీమ్ న్యూస్**

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం అవగాహనా సదస్సు గురువారం సికేఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ధర్మరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం లక్ష్యం ప్రజల్లో పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనారోగ్య ప్రభావాలపై అవగాహన కల్పించడం అని తెలిపారు. ఈ కార్యక్రమం దేశం, రాష్ట్రం, జిల్లా మాత్రమే కాకుండా గ్రామస్థాయిలో కూడా నిర్వహించబడుతోందని చెప్పారు. ధూమపానం మానేందుకు ఇష్టపడని వారికి సరైన సలహాలు ఇవ్వడం కూడా ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ధూమపానం వలన వ్యక్తిగత ఆరోగ్యానికి నష్టం కలగడమే కాకుండా, పక్కవారికి కూడా ప్రమాదం కలుగుతుందని వివరించారు. క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు వంటి అనేక సమస్యలకు ఇది కారణమని తెలిపారు. ప్రజలలో అవగాహన కల్పించడంలో వైద్య ఆరోగ్యశాఖతో పాటు ఐసిడిఎస్, ఇతర లైన్ విభాగాలు సమన్వయంగా పని చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మరెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, వాటి ప్రకటనలు, చట్టాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులు సమాజ సైనికులుగా మారి పొగాకును నిరోధించడంలో ముందుండాలని సూచించారు. తాత్కాలిక ఆనందాల కోసం పొగాకు వాడకం మానసిక స్థితిని దెబ్బతీసి జీవన ఏకాగ్రతను కోల్పోయేలా చేస్తుందని, కాబట్టి స్వీయ నియంత్రణ అత్యంత ముఖ్యమని తెలిపారు. చట్టాలు శిక్షించగలవు కానీ మానసిక నియంత్రణే నిజమైన రక్షణ అని పేర్కొంటూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం పాల్గొన్నవారందరూ పొగాకు ఉత్పత్తులను వాడకూడదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు, సికేఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, డిప్యూటీ డీఎంఅండ్హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్, సైకియాట్రిస్ట్ డాక్టర్ భరత్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, ఎన్సిసి అధికారి డాక్టర్ సతీష్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎన్టిపిసీ సూపర్వైజర్లు సోమేశ్వర్, ప్రకాశ్ రెడ్డి, సి.సి.నాగరాజు, సీఓ కుర్నేలు, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం ఫీజు తగ్గించాలి

### కే.యూ పరిపాలన భవనం ముందు డిగ్రీ విద్యార్థులతో ధర్నా






**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్ ఖమ్మం అదిలాబాద్ జిల్లాలలో చదువుతున్నటువంటి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు పెంచిన మొదటి సెమిస్టర్ ఫీజులు తగ్గించాలని డి.ఎస్.ఏ,పిడిఎస్యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రిజిస్టర్ గారికి వినతి పత్రం అందజేస్తూ పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, డి ఎస్ ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ ఇటీవల కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ ఫీజు ప్రకటనలో భారీగా మార్పులు జరిగాయని విద్యార్థుల తల్లిదండ్రులు రైతు కూలీలని అధిక ఫీజులు వారు కట్టలేరు అని ఈ ఫీజు పెంపు మీకు తగదని ఇంతకు ముందుకు రిజిస్ట్రేషన్ ఫీజు పేరుతో 80 రూపాయలు ఇప్పుడు ఏకంగా ఉన్న ఫీజుని 1200 వందలకు పెంచడం సిగ్గుచేటు అని మరియు వివిధ రకాల పేర్లతో మొత్తం ఫీజు విద్యార్థులు కట్టవలసింది 1340 రూపాయలు అయితే 3250 రూపాయలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు వెంటనే పెంచిన ఫీజులు మొత్తము తగ్గించాలని డిమాండ్ చేశారు లేనియెడల వేలాది మంది విద్యార్థులతో యూనివర్సిటీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అంకిత,పావని డి.ఎస్.ఎ జిల్లా నాయకులు సంజయ్,శశిధర్ డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తామన్న ఎలక్షన్ కమిషన్



TELANGANA STATE ELECTION COMMISSION
1st Floor, DTCP Building, Opp: PTI Building, A.C. Guards, Hyderabad – 500 004.

PRESS NOTE

DATE: 09.10.2025

The State Election Commission will abide by the directions issued today by the Hon'ble High Court.

Secretary

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

ఎన్నికల నోటిఫికేషన్పై స్టే ఇవ్వడంతో నిలిచిన ఎన్నికల ప్రక్రియ, హైకోర్టు ఉత్తర్వుల తర్వాత ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తూ గెజిట్ విడుదల చేయనున్నఈసీ, గెజిట్ విడుదల చేసిన వెంటనే నిలిచిపోనున్న ఎన్నికల ప్రక్రియ, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ను ఎత్తివేయనున్న ఎన్నికల కమిషన్..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# బీ.సీ రిజర్వేషన్స్ విషయంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న చర్య అడ్డ కత్తెర లో పడ్డ పోక చెక్కల ఉన్నది

**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**
**తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి**


**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

ఈరోజు తెలంగాణ రాష్ట్రము లో అధికారం రావటం కోసం నానా మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనం కోసం కామారెడ్డి డిక్లరేషన్స్ పేరుతో బీసీ బిడ్డల ఓట్లు దండుకొని అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీని నిరవేర్చటం లో విఫలమైంది అని, శ్రీకాంత్ గౌడ్ విమర్శించారు. గతంలో EWC రిజర్వేషన్స్ విషయం లో 2019 లోనే 10% రిజర్వేషన్స్ తోనే నాడు 60% కి చేరిన విషయాన్నీ శ్రీకాంత్ గౌడ్ గుర్తు చేసారు. తెలంగాణ జాగృతి మొదటి నుండి కుడా రాజ్యాంగ బద్దంగా చట్ట బద్ధంగా బీసీ లకు రావాల్సిన వాటా గురుంచి మొదటినుండి కొట్లాడుతున్నామని అన్నారు. . బీసీ రిజర్వషన్స్ విషయం లో నాటి అనేక కేసులు ఈ దేశం లో అనుభవం లో ఉన్న కాంగ్రెస్ ఎందుకు ఈ తప్పుడు వాగ్దానం చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ట్రిపుల్ టెస్ట్ నిబంధనలు తుంగలోకి తొక్కి ఇంపిరియల్ డేటా కు చట్ట బద్దత ఉండాలి, అన్ని రిజర్వేషన్స్ 50% కి మించకూడదు, ప్రజా ప్రతినిద్యానికి నష్టం వాటిల్లాకూడదు ఈ అంశాలు అన్ని కుడా గతం లో కే.కృష్ణమూర్తి వర్సెస్, స్టేట్ అఫ్ కర్ణాటక కేస్ లో, ఇంద్ర సహాని కేసులో స్పష్టంగా కోర్ట్ తీర్పులు ఉన్న, రాష్ట్ర ప్రభుత్వం కనీసం విచారణ చేయకుండా డేటా బిఫోర్ డీసిషన్ ప్రామాణికంగా జరిగితే ఇలాంటి సమస్యలు వచ్చేవి కావు అని అన్నారు కేవలం కాంగ్రెస్ మీము చేసాం కానీ కోర్ట్ లు ఆపినయి అని మళ్ళీ బీసీ బిడ్డలను మోసం చేయటం కోసమే ప్రీ ప్లాన్ డ్ గా ఎన్నికల కు పోయింది ఒకవైపు బీసీ సమాజాన్ని ఏమారుస్తూనే మరో వైపు కేసులు వేయించిన దుర్మార్గమైన సర్కార్ రేవంత్ కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు ఈ విషయం లో తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత తో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు.



## మానవతారాయ్ కి డాక్టరేట్ ప్రకటించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం





Addl.Controller of Examinations
(Confidential)

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ గవర్నర్ హైద్రబాద్ రాష్ట్ర మొట్ట మొదటి చిట్టచివరి ముఖ్యమంత్రి డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు జీవితం-సాహిత్యం అనే అశం పై తెలుగు శాఖ కు సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం గురువారం మధ్యాహ్నం మానవతారాయ్ కి డాక్టరేట్ ప్రకటించింది.ప్రస్తుత సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిత్యానంద రావు ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించారు.ఖమ్మం జిల్లా కల్లూరు కి చెందిన మానవతారాయ్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు.ఓయూ న్యాయ కళాశాలలో ఎల్.ఎల్.బి పూర్తి చేసిన మానవతారాయ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం లో శాశ్వత సభ్యునిగా కొనసాగుతున్నారు. విద్యార్థి నిరుద్యోగ జెఏసి ఛైర్మన్ గా నిరుద్యోగుల తరపున అనేక పోరాటాలు చేశారు.కాంగ్రెస్ పార్టీలో మానవతారాయ్ రెండు సార్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.పదేళ్ళ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పని చేసి కాంగ్రెస్ పార్టీ లో ప్రస్తుతం కీలకంగా పని చేస్తున్న మానావతారాయ్ కి డాక్టరేట్ రావటం పట్ల పలువురు అధ్యాపకులు ఆచార్యులు న్యాయవాదులు, విద్యార్థి నిరుద్యోగులు కాంగ్రెసు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## డాక్టర్ సీటు సాధించిన పోలీస్ పిల్లలను అభినందించిన సీపీ



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

యం.బి. బి.ఎస్ లో సీటు సాధించిన పోలీస్ పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభినందనందించారు. కొద్ది రోజుల క్రితం యం. బి. బి. ఎస్ మొదట విడత కౌన్సిలింగ్లో సెంట్రల్ జోన్ షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, హెూంగార్డ్ బాలకిషన్ కుమారుడు ముప్పా చందుకు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు, మరో హెూం గార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని.. వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని, తమ పిల్లలు యం. బి. బి. ఎస్ సీటు సాధించడం కృషి చేసిన తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అడిషనల్ డీసీపీ లు శ్రీనివాస్, ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ తో హెూం గార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో పత్తి కొనుగోలుకు కేంద్రాల ఏర్పాటు

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హనుమకొండ: పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో పత్తి కొనుగోలుకు చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ కార్యాలయంలో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 76463 ఎకరాల విస్తీర్ణంలో పత్తిని రైతులు సాగు చేశారని, సుమారుగా 917556 క్వింటాళ్ల పత్తి రానుందని పేర్కొన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ పంట ఉత్పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్తిని విక్రయించేందుకు రైతులు తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకుని కొనుగోలు కేంద్రాలకు రావాలన్నారు. పత్తిని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చేటప్పుడు చెత్తా చెదారం లేకుండా నాణ్యమైన పత్తిని తీసుకురావాలన్నారు. నాణ్యమైన పత్తి ఎనిమిది నుండి 12 శాతం లోపు తీసుకొని వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు పొందవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో మూడు జిన్నింగ్ మిల్లులలో కొనుగోళ్లు జరుగుతాయన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పారదర్శకంగా పత్తి కొనుగోలు ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తూనికలు కొలతలు, రవాణా, అగ్నిమాపక, సీసీఐ, ఏఎంసి అధికారులు పాల్గొన్నారు.

## బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

**జివో ఇస్తే నిలవదని తెలిసీ స్థానిక ఎన్నికల స్టంట్**
**42శాతం రిజర్వేషన్లకు ఎలా చట్టబద్ధత వస్తుందో తెలియదా**
**ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి**
**మాజీమంత్రి గంగుల కమలకార్ డిమాండ్**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేసిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్తో కలసి ఆయన మాట్లాడారు. బీసీల రిజర్వేషన్ జీఓ ద్వారా సాధ్యం కాదని, రాజ్యాంగ సవరణ జరిగితేనే ఫలితం ఉంటుందని ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టంగా చెప్పామని పేర్కొన్నారు. ఈ విషయంలో తమిళనాడు వెళ్లి కూడా అధ్యయనం చేసి వచ్చి వివరించామన్నారు. బీసీలను అవమానం చేసేలా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. జీఓ న్యాయస్థానంలో నిలబడదని సీఎం, మంత్రులు, అందరికీ తెలుసని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు జరపాల్సిందేనని డిమాండ్ చేశారు.బీహార్, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాకే బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్న రేవంత్ రెడ్డి జీవో ఎందుకు ఇచ్చారు. 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని జీఓ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. బీసీలు ఏం చేస్తారు లే అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లని జీవో ఇచ్చిందని ఆరోపించారు. 1992లో తమిళనాడు సీఎం జయలలిత, ఎమ్మెల్యేలను ఢిల్లీ తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ల కోసం భీష్మించి కూర్చోవడంతో కేంద్రం దిగివచ్చి రాజ్యాంగ సవరణ చేయడం వల్ల తమిళనాడులో బీసీలకు రిజర్వేషన్లు పెరిగాయని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్ల కోసం రేపే ఢిల్లీ వెళ్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు.42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది హెచ్చరించారు.ఎన్నికలకు తొందర లేదు, రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించిన తర్వాతే నిర్వహించాలన్నారు.చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి ఢిల్లీకి కదలాలని, రిజర్వేషన్ల అంశం తేలే వరకు హైదరాబాద్ రావద్దని సూచించారు. 56 సార్లు సొంత పనుల కోసం ఢిల్లీ వెళ్లిన సీఎం బీసీల కోసం ఒక్కసారి ఢిల్లీ వెళ్లి పోరాడాలని సూచించారు. రాహుల్ గాంధీని ఖుషీ చేసేందుకు, పదవులు కాపాడుకునేందుకు కాంగ్రెస్ నేతలు స్టంట్ చేస్తున్నారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.రాష్ట్రపతిని కలవకుండానే ఢిల్లీలో ధర్నా చేసి హంగామా చేశారని ఆరోపించారు.చట్టం పక్రియ పూర్తి కాకముందే జీవోఎలా తెస్తారని ప్రశ్నించారు.బీహార్లో ఓటర్లను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ కోసం తెలంగాణలో బీసీలను బలి పెట్టి రోడ్లపైకి తీసుకొచ్చారని ఆరోపించారు.స్టే వస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తూ వచ్చారు.హైకోర్టులో కేసు వేసింది కాంగ్రెస్ నేతలేనని పేర్కొన్నారు. ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్ అనేలా కాంగ్రెస్ వ్యవహరించిందని రవిచంద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం బీసీ రిజర్వేషన్లను ఉపయోగించుకుందని విమర్షించారు. అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీవో తీసుకొచ్చి ఆగం చేశారని మండిపడ్డారు. బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. బీసీల నోట్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన్ను కొట్టిందని,అంబేద్కర్ రాజ్యాంగం తమకు పట్టదు అన్నట్లుగా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని అన్నారు.

## బిసిలను 42శాతం పేరుతో కాంగ్రెస్ మోసం

**మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్**

**సూర్యాపేట,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో పరోక్షంగా మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని మాజీ రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 50 సంవత్సరాలుగా బీసీలకు, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. కోర్టులో జీఓ 9 నిలబడదని తెలిసి కాంగ్రెస్ ప్రభుత్వం నటించిందన్నారు. ఆర్టికల్ 9 సవరించి పార్లమెంట్లో అనుమతి వస్తే తప్పా ఇది సాధ్యం కాదని బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతూనే ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇచ్చామని, ఏదో పోరాడమని చెప్పుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నటించిందన్నారు. కోర్టు స్థానిక సంస్థల నోటిఫికేషన్ నిలిపివేసిందని, దీనికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ అన్నారు. ఆరూ గ్యారంటీల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో బీసీల మనోభావాలను, ఆత్మ గౌరవాన్ని అగౌరవ పరిచిందన్నారు. నోటిఫికేషన్ వెలువడడంతో ఎంతో మంది బీసీ అభ్యర్థులు డబ్బులు పోగొట్టుకున్నారని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతున్నట్లుగానే 42 శాతం రిజర్వేషన్ల సాధనకు పోరాడుతుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.

## విఎవోలకు ప్రభుత్వం శుభవార్త

**కాలపరిమితి ఎత్తివేస్తూ ఆదేశాలు**

**అమరావతి,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

గత వైసీపీ ప్రభుత్వంలో వీఓఏలకు విధించిన కాలపరిమితిపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కాలపరిమితిని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సెర్ప్ సీఈవో వాకాటి కరుణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్తో వీఓఏల ప్రతినిధి బృందం గురువారం వెలగపూడి సచివాలయంలో సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి వారి సమస్యలను తీసుకు వెళ్లారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో వీఓఏల పాత్ర ఎంతో కీలకమని వారికి ఆయన స్పష్టం చేశారు.రెండు నెలల్లో 5 జీ అండ్రాయిడ్ ఫోన్లను అందిస్తామని వీఓఏల ప్రతినిధి బృందానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## నేడు నెల్లూరు జిల్లాలో సిఎం చంద్రబాబు పర్యటన

**అమరావతి,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు అమరావతి సచివాలయం నుంచి హెలికాప్టర్లో బయలుదేరి సీఎం నెల్లూరు చేరుకోనున్నారు. నెల్లూరు అర్బన్ లోని మైపాడు గేట్ వద్ద చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 30 కంటైనర్లతో సిద్ధం చేసిన 120 షాప్ లను సీఎం పరిశీలించనున్నారు. ఆ కార్యక్రమం అనంతరం వెంకటాచలం మండలం, ఎడగాలి గ్రామానికి చేరుకుని అక్కడ నిర్మించిన నంద గోకులం లైఫ్ స్కూల్ను సీఎం ప్రారంభిస్తారు. అక్కడి విద్యార్దులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. అక్కడికి సమీపంలోనే గోశాలకు హాజరై నంది పవర్ ట్రెడ్ మిల్ మిషిన్, నంద గోకులం సేవ్ ద బుల్ ప్రాజెక్టులు, ఎడగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు సీఎం విజయవాడ చేరుకోనున్నారు.

## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

**హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ**
**బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు**
**మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

# హైకోర్టులో స్టే రావడం బాధాకరం

**ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం**
**ఉత్తర్వు కాపీలు అందాక తదుపరి కార్యాచరణ: పొన్నం**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తరువాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తరుపున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించడం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ వేసి, సబ్ కమిటీ వేశామని గుర్తు చేశారు. అనంతరం కేబినెట్ ఆమోదించి.. శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కి బీసీ బిల్లును పంపడం జరిగిందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని మంత్రి పొన్నం పేర్కొన్నారు. హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో జవాబు చెప్పాలని పొన్నం నిలదీశారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు



వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపివేత**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల పక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా తాత్కాలికంగా రద్దు అయ్యింది. ఎన్నికల పక్రియను కొనసాగించాలా లేదా అన్నదానిపై హైకోర్టు తుది ఆదేశాల తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేళ ఊపందుకున్న రాజకీయ వాతావరణం కొంత శాంతించింది.

## ఎంపి అర్వింద్ వ్యాఖ్యలపై బొంతు స్పందన

**తాను బిజెపితో టచ్‌లో లేనని స్పష్టీకరణ**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్) :**

బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిగా.. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్‌ను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ విషయం తాజాగా.. బొంతు రామ్మోహన్ స్పందించారు. ఎంపీ అర్వింద్ మాటలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ నుంచి పోటీ చేస్తానన్న ప్రచారం అవాస్తవమని తేల్చిచెప్పారు. బీజేపీలో అంతర్గత చర్చకు, తనకు ఎలాంటి సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నాను.. ఉంటాను అని బొంతు రామ్మోహన్ స్పష్టం చేశారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును ఎంపీ ధర్మపురి అర్వింద్ బీజేపీ అభ్యర్థిగా ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని.. బీజేపీ చీఫ్ రామచందర్ రావును ఆయన కోరారు. రామ్మోహన్‌కు ఎబివిపి బ్యాక్‌గ్రౌండ్ ఉందని ఎంపీ అర్వింద్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్పందించిన రామ్మోహన్ అదంతా ప్రచారమని తేల్చి చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

**భారీ మొత్తంలో మాదకద్రవ్యాల పట్టివేత**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ నగరంలో పోలీసులు భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను పట్టుకున్నారు. జీడిమెట్లలో 220 కిలోల ఎఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.72 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దేశీయంగా రూ.10 కోట్లు ఉంటుందన్నారు. నగరంలోని ఓ రసాయన పరిశ్రమలో తయారు చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఈ మాదకద్రవ్యాల తయారీలో ప్రధాన నిందితుడిగా శివరామకృష్ణ ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములాను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈగిల్ టీమ్ దాడిలో ఈ ఘటన వెలుగు చూసింది

## చిట్టీల పేరుతో కుచ్చుటోపీ

**3కోట్లతో పోలీస్ జంప్**

**విశాఖపట్టణం,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

విశాఖలోని ఎండాడలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఓ వ్యక్తి కుటుంబం చీటీల పేరుతో జనానికి కుచ్చుటోపీ పెట్టింది. ఏకంగా రూ.3 కోట్ల జనం సొమ్ముతో కానిస్టేబుల్ అండ్ ఫ్యామిలీ జంప్ అయింది. దీంతో బాధితులు ఏం చేయాలో అర్థం కాక.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనకాపల్లి డివిజన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. భార్య రవణమ్మ, కూతురుతో కలిసి ఎండాడలో ఉంటున్నారు. జగ్గారావు పోలీస్ కావడంతో.. అతని భార్య రవణమ్మ.. పోలీసమ్మ అవతారం ఎత్తింది. స్థానికంగా బాగానే పరిచయాలు పెంచుకుంది. అంతే కాదు 2019లో చీటీల వ్యాపారం షురూ చేసింది రవణమ్మ. లక్ష రూపాయల నుంచి 5 లక్షల రూపాయల వరకు చీటీలు నడిపించేది. క్రమంగా చీటీల దందాలోకి జగ్గారావు కూడా దిగాడు. బంధువులు, చుట్టుపక్కల అపార్టుమెంట్లలో ఉండేవాళ్లు, చిన్న చిన్న ఉద్యోగులు, ఇళ్లల్లో పని చేసేవారు, వాచ్‌మెన్లు.. ఇలా ఎవరినీ వదలలేదు. అందరితో మంచి మాటలు కలిపి చీటీలు వేయించారు. జనాల లక్షలకు లక్షలు వసూలు చేశారు. మరోవైపు జనం కూడా పిల్లల చదువులు, పెళ్లిళ్ల కోసం చీటీలు వేసుకుంటూ వచ్చారు..చాలా ఏళ్ల నుంచి నమ్మకంగా చీటీలు నడిపిన రవణమ్మ.. మొన్నటికి మొన్న రాత్రికి రాత్రి దుకాణం సర్దేసిరది. ఇళ్లు ఖాళీ చేసి జగ్గారావు, రవణమ్మ ఎక్కడికో వెళ్లిపోయారు. ఇల్లు తాళం ఉండే సరికి బాధితులంతా ఒక్కసారిగా షాకయ్యారు. తమ డబ్బులు పోయాయని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.. మరోవైపు జగ్గారావు, రవణమ్మ దంపతుల కొడుకు స్వరూప్ నెదర్లాండ్స్‌లో ఉండి కథ నడిపించాడని బాధితులు చెబుతున్నారు. మరోవైపు పోలీసులు.. ఇంట్లో ఉన్న జగ్గారావు, రవణమ్మ కుమార్తెను అదుపులోకి తీసుకున్నారు.

### 2లక్షల లంచం డిమాండ్‌తో దొరికిపోయిన తాసిల్దార్

**నల్లగొండ,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):ం**

నల్లగొండ జిల్లా చిట్యాల మండల తహసీల్దార్ కృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. గుండ్రంపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమికి సంబంధించన మ్యూటేషన్ కోసం రూ.2లక్షలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. తహసీల్ కార్యాలయంలో వ్యూహం ప్రకారం మాటువేసిన ఏసీబీ అధికారులు గురువారం తహసీల్దార్ గుగులోత్ కృష్ణా , మరో ప్రైవేట్ వ్యక్తి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకుని నాంబర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ సిబ్బంది లంచాలకు పాల్పడితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## హైకోర్టు వద్ద బిసి సంఘాల నేతల ఆందోళన

**సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

బిసి రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుధీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే. ఏజీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ బీసీ జనగణన నిర్వహించాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 57.6 శాతం ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఏజీ తెలిపారు. ఈ తీర్మానం సామాజిక న్యాయం దిశగా ముఖ్యమైన అడుగని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపకపోయినా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అది చట్టబద్ధమైనదే అని ఏజీ పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు

**55 ఏళ్లు అధికారంలో ఉన్నా బిసిలకు మొండిచేయి**
**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 55 ఏళు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ధి పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని.. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడాలని చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చాలని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని.. ధ్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందని.. ఢిల్లీని నిలదీస్తుందన్నారు.

## స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

**మైండ్ అప్లై చేయని నేతలు: రామ్‌చందర్ రావు**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీనీ అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు. మీరిచ్చిన హామీని మీరు అమలు చేయకుండా బిజెపిపై విమర్శలు ఎలా చేస్తారని అన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

**దశలవారీగా పనులు వేగవంతం చేయాలన్న భట్టి**
**మొదటి దశలో రూ.10,986 కోట్లతో నిర్మాణం: కోమటిరెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ పక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్**

**హైదరాబాద్,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

## బోల్తాపడ్డ బొలెరో..టమాటాల కోసం ఎగబడ్డ జనం

**సంగారెడ్డి,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

సంగారెడ్డి జిల్లా కంది మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. టమాటాల లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనాన్ని డీసీఎం ఢీ కొట్టింది. దీంతో బొలెరోలోని టమాటాలు రోడ్డుపై పడ్డాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు, స్థానికులు ఎగబడి టమాటాలను సంచుల్లో తీసుకెళ్లారు. ఈ ఘటనలో బొలెరో డ్రైవర్‌కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు.

## రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట


**రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది**
**బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ,అక్టోబర్9(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందుగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.


జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# త్రివిక్రమ్-వెంకీ కాంబో




### హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్

నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.



# అప్పట్లో రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో తెలీదు




### శివ సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపిందన్న శేఖర్ కమ్ముల

ఇండస్ట్రీని 'శివ' సినిమాకు ముందు తర్వాత అని చూడొచ్చని ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివ' మరోసారి అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసందే. నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో తనకు తెలియదన్నారు. టాలీవుడ్ చరిత్రలో మలుపుతిప్పిన సినిమాగా గుర్తింపు పొందింది 'శివ'. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపింది. 1989లో విడుదలైన ఈ సినిమా, సాంకేతికంగా, కథా పద్ధతిలో, మేకింగ్‌లో విప్లవాత్మక మార్పులను తెచ్చింది. యాక్షన్ చిత్రాలకే కాదు, కాలేజీ డ్రామాలకు కూడా రియలిస్టిక్ టచ్ ఇచ్చిన మొదటి తెలుగు సినిమా ఇది అని సినీ అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. ఇప్పుడు ఈ లెజెండరీ సినిమా మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవంబర్ 14న 'శివ' రీ-రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని గురించి తన భావాలను పంచుకున్నారు. 'అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో నాకు తెలియదు. కానీ 'శివ' సినిమా చూశాక సినిమా అంటే ఏమిటో, దాన్ని ఎలా ఆలోచించాలో అర్థమైంది. ఆ సినిమా నా దృష్టి, నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసింది' అంటూ కమ్ముల పేర్కొన్నారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఆ సినిమాకు ఉన్న ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తున్నాయి. రియలిస్టిక్ సినిమాలకు పేరుగాంచిన శేఖర్ కమ్ముల దృష్టిలో 'శివ' కేవలం ఒక సినిమా కాదు, అది ఒక పాఠశాల లాంటిదట. ఈ సినిమా ప్రభావం తన దర్శకత్వ శైలిలో కూడా కనిపిస్తుందని తెలిపారు.

# మోహన్ లాల్ చిత్ర రికార్డులు బ్రేక్




### 300 కోట్లు వసూలు చేసని కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది. ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకుపోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇక ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడొస్తుందా? అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబరు 20వ తేదీ నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు 'లోక' యూనివర్స్ కొనసాగుతుందని ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఇందులోభాగంగా 'లోక: చాప్టర్2'ను నిర్మాత దుల్కర్ సల్మాన్ ఇటీవల ప్రకటించారు. ఇందులో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# బద్రీనాథ్‌తో 40 కోట్లు బొక్క: అల్లు అరవింద్

అల్లు అర్జున్ ఇప్పుడు ఐకాన్ స్టార్ గా ఇండియా రేంజ్ లో దూసుకుపోతున్నాడు. పుష్ప సినిమా తర్వాత ఆయనకు పాన్ ఇండియా మార్కెట్ బాగా పెరిగింది. వందల కోట్ల బిజినెస్ చేస్తోంది ఆయన సినిమా. అయితే ఈ స్థాయిలో బన్నీ సినిమాలు చేస్తుంటే.. ఆయన వల్ల అల్లు అరవింద్ 40 కోట్లు నష్టపోయాడు. బద్రీనాథ్ మూవీ విషయాన్ని అల్లు అరవింద్ స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. అల్లు అర్జున్ హీరోగా వివి వినాయక్ డైరెక్షన్లో వచ్చిన భారీ బ్జడెట్ మూవీ బద్రీనాథ్. అయితే ఈ సినిమాను ముందు అల్లు అరవింద్ రిజెక్ట్ చేశాడంట. కానీ అల్లు అర్జున్ ఇందులోని యాక్షన్ సీన్స్ కోసం పట్టుబట్టి మరి చేశాడు. ఈ సినిమా రిజల్ట్ ఎందుకో తేడా కొడుతుందని ముందు నుంచి అరవింద్ చెబుతూనే ఉన్నాడంట. సినిమాకు బ్జడెట్ అనుకున్న దానికంటే రెండింతలు ఎక్కువైంది. అప్పుడున్న బన్నీ మార్కెట్ కుమించి బ్జడెట్ అయింది. రిలీజ్ కి ముందు కూడా అరవింద్ కు ఈ సినిమా గురించి తేడాగానే ఉందని అనిపించింది. అనుకున్నట్టు గానే సినిమా డిజాస్టర్ అయింది. బ్జడెట్ భారీగా ఉండడంతో నష్టాలు ఎక్కువగానే వచ్చాయి. ఆ సినిమాకు ఎంత లేదన్న 40 కోట్ల వరకు నష్టాలు వచ్చాయని అల్లు అరవింద్ స్వయంగా తెలిపాడు. ఆ దెబ్బతోనే చాలా రోజులు పెద్ద సినిమాలు నిర్మించలేదని స్పష్టం చేశాడు. తిరిగి కోలుకోవడానికి కొంచెం టైం పట్టిందని.. కెరీర్ లో ఇలాంటి అనుభవాలు కూడా మంచివే అంటూ తెలిపాడు అరవింద్.




HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM